# ఆడబిడ్డలకు సర్కారు కానుక

- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్
- మండల పరిషత్‌లో బతుకమ్మ చీరెల పంపిణీ



మండల పరిషత్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి, అక్టోబర్ 6: ఆడబిడ్డలకు బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నదని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పలువురు మహిళలకు బతుకమ్మ చీరెలను పం పిణీ చేసి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల పండుగలను గౌరవిస్తున్నదన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం నర్సింగపూర్‌లో యాదవ సంఘ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. కుర్మ సంఘ భవనం మిగులు పనులకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీని అందించారు. ప్రభుత్వ పాఠశాలలో సీఎం కేసీఆర్ అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నేత జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీటీసీ కత్తెరపాక ఉమాకొండయ్య, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, సర్పంచులు గుంటి లతాశ్రీ, రమేశ్, శంకర్, నందయ్య, ఎంపీటీసీలు బుచ్చమ్మ, గీతా, ఉపేందర్, కోఆప్షన్ సభ్యుడు అజ్జు ఉన్నారు.



గౌడ కుల సంఘానికి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చల్మెడ లక్ష్మీనరసింహారావు

# కుల సంఘాల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు
- రెడ్డి, యాదవ, గౌడ కులసంఘాలకు భూమి పట్టాలు అందజేత

వేములవాడ, అక్టోబర్ 6: కులసంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సంగీత నిలయంలో రెడ్డి, యాదవ, గౌడ కుల సంఘాలకు భూమి పట్టాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తో అన్నివర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్‌తోపాటు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. రాబోయే కాలంలో బీసీ, మైనార్టీలకు ఆర్థిక సాయం, దళితబంధు, నిరంతరం కొనసాగుతాయన్నారు. దళితబంధు మొదటి విడుతలో 100 యూనిట్లను పారదర్శకంగా నిరుపేదలకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు కృషి ఎంతో ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన వేములవాడకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించిన గొప్ప చరిత్ర చెన్నమనేని కుటుంబానిదేనని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, రెడ్డి, యాదవ, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు పరికరాలు అందిస్తున్న గోపాల్ రావు, సర్పంచ్

## సబ్బండవర్గాలకు సంక్షేమ పథకాలు

ముస్తాబాద్, అక్టోబర్ 6: కేసీఆర్ ప్రభుత్వం సబ్బండవర్గాల సంక్షేమ పథకాలు అందిస్తున్నదని ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సర్పంచులు కలకొండ కిషన్‌రావు, వెల్ముల విజయరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వారు పలు గ్రామాల్లో దివ్యాంగులకు ఉపకరణాలు, క్రీడాకారులకు సామగ్రిని పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు సర్వర్‌పాషా, కొమ్ము బాలయ్య, బత్తుల అంజయ్య, వెంకటస్వామి, గుండవేని తిరుపతి, సుధాకర్‌రావు, కొత్తపల్లి నారాయణ, అనిల్, ప్రమోద్‌రావు, వకీవోద్దీన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు డివైనింగ్‌కు రూ.35కోట్లు మంజూరు

వేములవాడ, అక్టోబర్6: వేములవాడ రాజన్న భక్తుల సౌకర్యార్థం రోడ్ల వెడల్పు కార్యక్రమానికి రూ.35కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే చెన్నమనే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాజన్న ఆలయం నుంచి మూలవాగు బిడ్జి వరకు రోడ్ల డివైనింగ్ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందుకు కృషి చేసిన మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, అక్టోబర్ 6: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ లెక్కింపు శనివారం ఆలయ ఓపెన్‌స్లాబ్ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ ఓపెన్‌స్లాబ్ పై ఉదయం 8గంటలకు నిర్వహించే హుండీ లెక్కింపు అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని సూచించారు.

## 40కోడెలు అప్పగింత

వేములవాడ టౌన్, అక్టోబర్ 6: వేములవాడ రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల నుంచి శుక్రవారం 40 కోడెలను రెండు గో సంరక్షశాల సేవా సంస్థ నిర్వాహకులకు అధికారులు శుక్రవారం అందజేశారు. ఇక్కడ ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, పర్యవేక్షకుడు గుండి నర్సింహమూర్తి, సీనియర్ అసిస్టెంట్ వీ శ్యాం, రికార్డ్ అసిస్టెంట్ శంకర్, తదితరులు ఉన్నారు.

## ఐదుగురికి జైలు శిక్ష

వేములవాడ, అక్టోబర్ 6: డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన ఐదుగురికి ఒక రోజు జైలుశిక్షతోపాటు ₹వెయ్యి జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్‌మహాజన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోతున్నారన్నారు. ప్రమాదాల నివారణకు గానూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో వేములవాడ పట్టణ పరిధిలోని ఐదుగురికి న్యాయస్థానం ఒక రోజు జైలు శిక్షతోపాటు జరిమానా విధించిందని తెలిపారు.





సిరిసిల్ల రూరల్ /ఎల్లారెడ్డిపేట: బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్ పర్సన్ సరస్వతి, లక్ష్మణ్‌రావు

# ఆడబిడ్డలకు సర్కారు కానుక

సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/వేములవాడ రూరల్/రుద్రంగి/చందుర్తి, అక్టోబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా ఆడబిడ్డలకు చీరెలను పంపిణీ చేసింది. ఈ క్రమంలో శుక్రవారం పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులకు ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ సరస్వతి చీరెలను పంపిణీ చేశారు. తర్వాత ఓబులాపూర్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. ఇక్కడ వైస్‌ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా, మండలాధ్యక్షులు మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, సర్పంచులు నందగిరి నర్సయ్య, నక్క రేవతి, ఆత్మకూరి రంగయ్య యాదవ్, మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఎంపీటీసీలు ములిగే దుర్గాప్రసాద్, బైరినేని రాము, రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కొమ్మెటి రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సద్దరోజా, తిరుపతిరెడ్డి, రాములు, మల్లేశంయాదవ్, నిర్మల, సంతోష్‌గౌడ్ ఉన్నారు.

- ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డితో కలిసి మహిళలకు జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు చీరలను పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఆడబిడ్డలకు చీరెలు అందించారు.
- కోనరావుపేట మండలం మరిమడ్లలో చీరలను సర్పంచ్ మాట్ల అశోక్ మహిళలకు పంపిణీ చేశారు. ఇక్కడ ఉపసర్పంచ్ చంద్రం, వార్డు సభ్యులు, మహిళలు ఉన్నారు.
- రుద్రంగి మండల పరిషత్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీడీవో శంకర్, ఏపీఎం రాజు, కోఆప్షన్ సభ్యురాలు జమీలాబేగం, ఎంపీవో సుధాకర్, నాయకులు గంగం మహేశ్, కొమురె శంకర్, మేకల రాజేందర్, నాగులపెల్లి రవి, పూదరి శ్రీనివాస్, కార్యదర్శి రాందాస్ ఉన్నారు.
- వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారం గ్రామాల్లో ఎంపీపీ బండ మల్లేశం, జడ్పీటీసీ ఏశ వాణి మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఇక్కడ సర్పంచులు అడ్డిక జైపాల్‌రెడ్డి, పండుగ తిరుపతి, ఎంపీటీసీ తిరుపతి, నర్సవ్వ, ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, దేవయ్య, ఉన్నారు.
- చందుర్తి మండలం కట్టలింగంపేటలో సర్పంచ్ జమున మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఎంపీటీసీ పెగెర్ల రమేశ్‌రావు, జీపీ సెక్రటరీ అనిల్, వార్డు సభ్యులు ఉన్నారు.





రుద్రంగి/వేములవాడ రూరల్: చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వరూపారాణి, సెస్ డైరెక్టర్, ప్రజాప్రతినిధులు

## బీమాతో కుటుంబానికి ధీమా

వేములవాడ, అక్టోబర్ 6: బీమాతో ఖాతాదారుడి కుటుంబ సభ్యులు ధీమా ఉండవచ్చని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడకు చెందిన గుగులోత్ రవి ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో గాయత్రీ బ్యాంకు ద్వారా మంజూరైన ₹లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును రవి భార్య సునీతకు ఎస్పీ చేతులమీదుగా మేనేజర్ గజేంద్ర అందించారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 6: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రాజన్న ఆలయంలో శుక్రవారం స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలపూజల అనంతరం గర్భగుడిలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. ఇక్కడ అర్చకులు కేశన్నగారి కృపాల్, గోపన్నగారి చందు, మామిడిపెల్లి శరత్, ఒజ్జల ఆదిత్య, పారువెల్ల శ్రీనాథ్, విశ్రాంత ముఖ్య అర్చకుడు భాను ఉన్నారు.

## వట్టిమల్లలో శుద్ధ జలకేంద్రం ప్రారంభం



వట్టిమల్లలో శుద్ధ జలకేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు వికాస్‌రావు, దీప

కోనరావుపేట, అక్టోబర్ 6: వట్టిమల్ల గ్రామంలో ప్రతిమ పౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధ జలకేంద్రాన్ని ప్రతిమ వైద్యులు చెన్నమనేని వికాస్‌రావు, దీప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించడానికి ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు మామిడిపల్లిలో పర్యటించారు. ఇక్కడ సర్పంచులు కొమ్ము స్వప్న, కొక్కుల భారత, ఉప సర్పంచులు రాంరెడ్డి, పుంగంగౌడ్, నేతలు పురుషోత్తమరావు, సురేందర్‌రావు, కృష్ణస్వామి, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి ఉన్నారు.

## వయోవృద్ధులకు ఉపకరణాలు అందజేత

వేములవాడ రూరల్, అక్టోబర్ 6: వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండ మల్లేశం, జడ్పీటీసీ ఏశ వాణి శుక్రవారం వయోవృద్ధులకు ఉపకరణాలను అందజేశారు. రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకంలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని వయోవృద్ధులకు వీల్ చైర్లు, హియరింగ్ ఎయిడ్, నడుంపట్టీలు, చేతి కర్రలను 20మందికి అందించామన్నారు. ఇక్కడ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, సర్పంచులు కట్కం మల్లేశం, జైపాల్‌రెడ్డి, పండుగ తిరుపతి, పెంద్యాల తిరుపతి, చంద్రయ్య, ఎంపీటీసీ తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఉన్నారు.



దివ్యాంగులకు అందజేసిన ఉపకరణాలతో ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు